NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2011

# TELUGU HOME LANGUAGE: PAPER II

Time: 2½ hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 12 pages.
2. Read the instructions to each question carefully.
3. Answer all questions.
4. All answers must be written in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2011

# 1 - వ భాగము

## పద్యములు

### చూచిన పద్యం

1.1 క్రింద ఇచ్చిన నాలుగు పద్యములలో, ఏ రెండు పద్యములకైనా చిన్న వ్యాసాలు వ్రాయండి.

మీ వ్యాసములో ఆ పద్యమును వ్రాసిన వారు/శతకం, ఆ పద్యము యొక్క అర్థం మరియు నీతి ఉండాలి.

మీరు ఏ పద్యముపై వ్యాసము వ్రాస్తున్నారో ఆ పద్యము యొక్క మొదటి పదమును వ్రాయండి.

1.1.1 కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగనేరవు మరి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

1.1.2 అనువుగానిచోట నధికులమనరాదు,
కొంచెముండుటెల్ల కొదువ గాదు
కొండ అద్దమందు కొంచెమై యుండదా ?
విశ్వదాభిరామ వినుర వేమ.

1.1.3 ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము

1.1.4 తనువున విరిగిన యలుగుల
ననువున పుచ్చంగ వచ్చు; అతి నిష్ఠురతన్
మనమున నాటిన మాటలు
వినుమెన్ని యుపాయములను వెడలునె? యధిపా! (20)

IEB Copyright © 2011

1.2 **చూడని పద్యం**

**ఈ క్రింది వాక్యములలోని ఖాళీలను నింపండి.**

ఉప్పు కప్పురంబు ఒక్క పోలిక నుండు
చూడ చూడ రుచుల జాడ వేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ ! వినుర వేమ !

మేడిపండు చూడ మేలిమై ఉండును
పొట్ట విచ్చి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింక మీ లాగురా
విశ్వదాభిరామ ! వినుర వేమ !

అల్పుడెపుడు పల్కు ఆడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?
విశ్వదాభిరామ ! వినుర వేమ !

తప్పు లెన్నువారు తండోపతండంబు
ఉర్విజనుల కెల్ల ఉండుతప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ ! వినుర వేమ !,

1.2.1 ఉప్పు కప్పురంబు నొక్క _______ నుండు
_______ చూడ _________ జాడ వేరు
పురుషులందు _________ పురుషులు వేరయా
విశ్వధాభిరామ __________ వేమ (5)

1.2.2 ఈ క్రింది వాక్యములు నిజమా/అభద్దమా వ్రాయండి.

| | |
|---|---|
| ఉప్పు చక్కెర ఒకే రకంగా ఉండును | నిజము/అభద్దము |
| ఉప్పు కర్పూరము ఒకే రుచిగా ఉండును | నిజము/అభద్దము |
| ఉప్పు కర్పూరము జాడ ఒకే రకముగా ఉండును | నిజము/అభద్దము |
| పురుషులందరు ఒకే రకంగా ఉందురు | నిజము/అభద్దము |
| పుణ్య పురుషులు వేరుగా ఉందురు | నిజము/అభద్దము |

(5)
**[30]**

IEB Copyright © 2011 

IEB Copyright © 2011

## 2 వ భాగము

## నవల

(ఈ క్రింది నవలల నుండి ఏదైన ఒక నవల గురించి వ్రాయండి)

2.1 మీరు చదివిన ఒక మంచి ప్రముఖ నవలను (తెలుగు నవల) నీ సొంత వాక్యములలో1 1/2 పేజీలకు మించకుండా వ్రాయండి. (25)

### లేక

2.2 ఈ క్రింద ఇచ్చిన పేరా " కష్ట నష్టాలు" లోనిది, అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

## కష్ట నష్టాలు

రామనాథం ఆ ఊళ్ళో మోతుబరి రైతు. అతని ఏకైక పుత్రుడు సోమనాథం. అతడు పెద్ద చదువులు చదివి ఇంటికి తిరిగి వచ్చాడు. తాను చేస్తున్న వ్యవసాయం తన కొడుక్కి అప్పగించి తాను విశ్రాంతి తీసికొందామనుకొన్నాడు రామనాథం.



కాని సోమనాథానికి వ్యవసాయం చేయాలని లేదు. అతడు తన తండ్రితో " వ్యవసాయం అంతగా లాభసాటి కాదు. కష్టపడినందుకు తగిన ఫలితం ఉంటుందను కోవటానికి వీలులేదు. అతివృష్టి అనావృష్టి ఏర్పడి చేసిన శ్రమ అంతా బూడిదపాలు కావచ్చు "అన్నాడు.

కొడుకు మాటలకు నివ్వెరపోయి రామనాథం " అయితే ఏం చేయాలని నీ ఉద్దేశం ? ఆ విధంగానే చేయి " అని అన్నాడు.



సోమనాథం ఆ ఊళ్ళోనే లక్షలమీద వ్యాపారం చేస్తున్న ఓ ప్రముఖుణ్ణి కలిసికొని " ఏ విధమైన వ్యాపారం లాభసాటిగా ఉంటుందంటారు " అని అడిగాడు.

IEB Copyright © 2011 

ఆ వ్యాపారి నిట్టూర్చి, " ఏం వ్యాపారం నాయనా ! చదువుకున్న వాడివి. చూస్తూ చూస్తూ ఈ రొంపిలో ఎందుకు దిగుతావు ? వ్యాపారం వెనుకటంత లాభసాటిగా ఉండటంలేదు. వ్యాపారస్థులు జాస్తి అయ్యారు. పోటీ హెచ్చింది. వ్యాపారం చేసేవాడికి సుఖం లేదు. శాంతి లేదు. " అన్నాడు.



వ్యాపారంలోని కష్టనష్టాలను గురించి వివరంగా విన్న తర్వాత సోమనాథానికి వ్యాపారంమీద విముఖత పుట్టింది. అతను అక్కడి నుండి నేరుగా నగరానికి వెళ్ళి అక్కడ ఒక పెద్ద ప్రభుత్వోద్యోగిని కలిసికొని తన విషయమంతా చెప్పి ఏదైనా ఒక ఉద్యోగం ఇప్పించమన్నాడు.

"ఎందుకు నాయనా ! కొలువు చేస్తానంటున్నావ్. ఉద్యోగం చేయడమంటే కత్తిమీద సామే ! యజమానికి ఆగ్రహం కల్గినా, అనుగ్రహం కల్గినా ప్రమాదమే. ఆత్మాభిమానం చంపుకొని నౌకరీ చేయాలి. ఎంతచేస్తే మాత్రం ఊరా ? పేరా ? చదువుకొన్నావ్, తెలివితేటలున్నాయ్. భూములున్నాయంటున్నావ్. నీ తెలివితేటలు వ్యవసాయంలో చూపావంటే నీవింత తిని పదిమందికి ఇంత కూడు పెట్టగలుగుతావు. ఈ ఉద్యోగాల బ్రతుకులు చాలీ చాలనివి. ఇంతా చేసి ఉద్యోగం దొరకాలంటే మాటలు కాదు."

ఆ ఉద్యోగి చెప్పిన మాటల్లో నిజం ఉందని సోమనాథానికి తోచింది. ఇంటికి తిరిగి వచ్చాడు. ముఖం వేలాడేసుకొని వచ్చిన కొడుకును చూచి రామనాథం విషయం తెల్సికొని ఇలా అన్నాడు.

" నీ వొక్క వ్యవసాయంలోనే కష్టనష్టాలున్నాయనుకొన్నావు నాయనా ! అది నీ తప్పు కాదు. నీకు వ్యవసాయం గురించి ఏమాత్రం అనుభవం ఉంది ? వాస్తవం ఏమంటే ఎక్కడ లాభమనేది ఉంటుందో అక్కడ కాస్తో-కూస్తో నష్టంకూడా ఉంటుంది. పూర్తి సుఖంతో కూడి అచ్చంగా లాభమే ఇచ్చే పని ఎక్కడా ఉండదు. జీవితంలో కష్టనష్టాలు అడుగడుగునా ఉంటాయి. మనిషికి కావాల్సింది దీక్షా, ఆత్మ స్థైర్యమూనూ. ఇవి ఉంటే ఎన్ని కష్టనష్టాలెదురైనా వాటిని ఎదుర్కొని జయించవచ్చు " అన్నాడు.



తండ్రి మాటలతో సోమనాథం మనస్సు కుదుటపడింది. అతను వ్యవసాయమే చేసి సమర్థుడనిపించుకొన్నాడు.

(శ్రీ గంగిశెట్టి శివకుమార్ గారి రచన)
(యథా రాజా తథా ప్రజా - బాలం అకాడమీ ప్రచురణ)

## ప్రశ్నలు

2.2.1 ఈ కింది పదాలకు అర్థాలు రాయించండి.

| | | | | |
|---|---|---|---|---|
| (a) | ఏకైక | – | ఒకే ఒక | (1) |
| (b) | అతివృష్టి | – | ఎక్కువ వానలు | (1) |
| (c) | నివ్వెరాపోవు | – | ఆశ్చర్యపడు | (1) |
| (d) | అనుగ్రహం | – | దయ | (1) |
| (e) | రొంపి | – | బురద | (1) |

2.2.2 ఈ కింది పదాలను సొంతవాక్యాల్లో రాయించండి.

| | | |
|---|---|---|
| (a) | అప్పగించు | (1) |
| (b) | లాభసాటి | (1) |
| (c) | నివ్వెరపోవు | (1) |
| (d) | పోటి పెచ్చు | (1) |
| (e) | బూడిదపాలు | (1) |

2.2.3 ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి.

(a) రామనాథం ఏం చేద్దామనుకున్నాడు ? (2)

(b) సోమనాథం తండ్రితో ఏమని చెప్పాడు? (2)

(c) సోమనాథానికి వ్యాపారి ఏం చెప్పాడు? (2)

(d) సోమనాథానికి ఉద్యోగి ఏం సలహా ఇచ్చాడు? (2)

(e) సోమనాథం మొదట ఏయే వృత్తులు లాభసాటిగా ఉంటాయను కొన్నాడు? (2)

2.2.4 ఈ కింది వాక్యాలలోని ఖాళీలను మీ పుస్తకంలోని పదాలతో పూర్తిచేయించండి.

(a) రామనాథం ఆ ఊళ్లో __________ రైతు. (1)

(b) రామనాథం __________ పుత్రుడు సోమనాథం. (1)

(c) కొడుకు మాటలకు రామనాథం __________. (1)

(d) వ్యాపారం చేసేవాడికి __________ లేదు. (1)

(e) ఉద్యోగాల బ్రతుకులు __________. (1)

**[25]**

## 3 వ బాగము

## నాటకము

**"కన్యాశుల్కం" నాటకము గురించి వివరంగా 1 1/2 నుండి 2 పేజిలకు మీ సొంత మాటలలో వ్రాయండి**

**లేక**

**"సెలవు చీటీ" నాటకమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

IEB Copyright © 2011

3.1

(25)

3.2



# సెలవు చీటి

(బడి ముగిసినది. మూడవతరగతి గదినుండి పిల్లలు అందరును ఆటలకు పోవుచుండిరి. సరళ అను పిల్ల ఆగి ఉపాధ్యాయురాలిని సమీపించెను.)

సరళ :— నమస్కారమండీ.

ఉపాధ్యాయురాలు :— ఏమి, సరళా? ఏదేని పనిఉన్నదా ?

స. :— రేపు నాకు సెలవు కావలెనండి.

ఉ. :— ఎందుకు ?

స. :— మా అమ్మకు జ్వరము వచ్చినది. నేటి ఉదయము ఆమెకు తోడుగా ఆసుపత్రికి పోతిని. డాక్టరుగారు రేపు ఉదయము రెండు మూడు గంటలసేపు ఆసుపత్రిలో ఉండునట్లు రమ్మనిఅన్నారు. ఏదో పరీక్ష చేయవలెనట. అందువలన నేను రేపు బడికి రాలేను.

ఉ. :— అయ్యో, పాపము ! కాని మీనాయనగారు ఊరిలో లేరా ?

స. :— ఉన్నారండి. కాని వారికి సెలవు దొరుకుట కష్టము.

ఉ. :— అట్లేపొమ్ము. సెలవుచీటి వ్రాసియిచ్చి పొమ్ము.

స. :— నేను ఇంతవరకు ఎప్పుడును సెలవుచీటి వ్రాయలేదండి. నాకు వ్రాయరాదు.

ఉ. :— దానిలో ఏమి ఉన్నది ? కాగితము తెమ్ము. ఇప్పుడే వ్రాయుదువుగాని.

స. :— ఇదిగోనండి.

ఉ. :— మొదలుపెట్టుము. ముందుగా నీవు ఎక్కడనుండి ఏ తేదీన వ్రాయుచున్నావో పూర్తిగా వ్రాయుము. ఇది నీ విలాసము అన్నమాట. అది కాగితములో పైన కుడి ప్రక్కను ఉండవలెను.

స. :— సరేనండి. వ్రాసితిని.

ఉ. :— ఇక ఎడమ ప్రక్కను నీవు ఎవరికి ఉత్తరము వ్రాయుచున్నావో వారి విలాసము వ్రాసి వారికి నమస్కారము వ్రాయవలెను. పిమ్మట నీవు వ్రాయవలసిన విషయము వ్రాసి సంతకము చేయవలెను.

IEB Copyright © 2011

స. :— దయచేసి రెండు నిమిషములు ఆగండి. వ్రాసిఇచ్చెదను.

ఉ. :— సరే.

స. :— ఇదిగోనండి సెలవుచీటి. సరిగా ఉన్నదా? మా ఇంటి వద్దనుండి వ్రాసినట్లు వ్రాసితిని. (సెలవుచీటిని చదువును.)

శ్రీమతి పద్మావతిగారు, ఇంటినెంబరు 3-75,
మూడవతరగతి ఉపాధ్యాయురాలు, పో. సిరిపురము,
బాలికల పాఠశాల, ఆదిలాబాదు జిల్లా
పో. సిరిపురము, 10-9-1970
ఆదిలాబాదు జిల్లా.

అమ్మా,

నమస్కారము. రేపు ఉదయము మా అమ్మతో నేను ఆసుపత్రికి తోడు వెళ్ళవలెను. కనుక బడికి రాలేను. అందువలన రేపు నాకు సెలవు దయచేయుడు.

ఇట్లు
విధేయురాలు,
సిరిపురపు సరళ,
మూడవతరగతి

ఉ. :— బాగున్నది. ఇంటివద్దనుండి వ్రాసినట్లు వ్రాసితివి కదా. ఈ చీటిని ఏమిచేయుదువు?

స. :— పంపుటకు ఎవ్వరును లేరండి. కవరులోపెట్టి పోస్టులో వేతును.

ఉ. :— (నవ్వుచు) కవరుమీద నా విలాసము లేకుండనే పోస్టులో వేయుదువా?

స. :— మరచితినండి. చీటిలో ఎడమ ప్రక్కనఉన్న మీ విలాసమే వ్రాసి పోస్టుచేసెదను.

ఉ. :— ఇక ఎప్పుడు సెలవు కావలసినను ఇట్లే చీటి వ్రాయవలెను. గుర్తుంచుకొనుము.

స. :— మంచిదండి. నమస్కారము.

3.2.1 శెలవు అడిగిన విద్యార్థి పేరు ఏమి? (1)

3.2.2 ఆ విద్యార్థి ఎన్నో తరగతి చదువుతున్నది? (1)

3.2.3 ఏ రోజు శెలవు కావాలని అడిగెను? (1)

3.2.4 ఎందుకు శెలవు కావలనని అడిగెను? (1)

3.2.5 ఉపాధ్యాయురాలు పేరు ఏమి? (1)

3.2.6 శెలవు చీటిని ఏ రోజు వ్రాసెను? (1)

3.2.7 బడి ఏఊరిలో ఉన్నది? (1)

3.2.8 ఆ బడి ఏ జిల్లాలో ఉన్నది? (1)

3.2.9 ఆ విద్యార్థి ఇంటి నంబరు ఎంత? (1)

3.2.10 ఆ విద్యార్థి అమ్మతో ఎందుకు ఆస్పత్రికి వెళ్ళుతున్నది? (1)

3.3 ఈ క్రింది వాక్యములలోని ఖాళీలను పూరించండి.

3.3.1 రేపు నాకు ________ కావలెనండి (1)

3.3.2 మీ నాన్నగారు ________ ఊరిలో లేరా? (1)

3.3.3 శెలవు చీటి _____ ఇచ్చి పొమ్ము. (1)

3.3.4 ______________ నీవు ఎక్కడ నుండి ఏ _________
వ్రాయుచున్నావో పూర్తిగా వ్రాయుము. (2)

3.4 ఈ క్రింది వాక్యములను సరిగా వ్రాయండి

3.4.1 వచ్చినది అమ్మకు మా జ్వరము (1)

3.4.2 రేపు రాలేదు బడికి నేను అందువలన (1)

3.4.3 పాపము మీ నాయనగారుకాని అయ్యో లేరా ఊరిలో (1)

3.4.4 పొమ్ము పొమ్ము అట్టచీటి వ్రాసి ఇచ్చి శెలవు (1)

3.4.5 కుడి కాగితములో అది పైన ఉండవలెను ప్రక్కన (1)

3.5 ఈ క్రింది వాక్యములు నిజమా/అబద్ధమా వ్రాయండి

3.5.1 విద్యార్థి పేరు సిరిపురమం పద్మ నిజము/అబద్ధము (1)

3.5.2 ఉపాధ్యాయురాలు పేరు అదిలాబాదు. నిజము/అబద్ధము (1)

3.5.3 సరళ అమ్మకు కీళ్ళ నొప్పి వ్యాది నిజము/అబద్ధము (1)

3.5.4 సరళ బడి పేరు బాలల పాఠశాల నిజము/అబద్ధము (1)

3.5.5 సరళ ఇంటి నంబరు 3-75 నిజము/అబద్ధము (1)

**[25]**

**Total: 80 marks**

IEB Copyright © 2011